9న సైన్స్ ప్రదర్శనను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఫిబ్రవరి 9న రామచంద్రపురంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని రేవతి సైన్స్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ సి.కవిత, ఫౌండేషన్ అధ్యక్షుడు కె.శ్రీకృష్ణ సాయి ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పోటీలో పాల్గొనే విజేతలకు వివిధ కేటగిరీల వారీగా నగదు బహుమతితో పాటు, పుస్తకాలు, సైన్స్ కిట్స్ అందజేస్తామని తెలిపారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొనేవారు తమ వివరాలను జనవరి 31 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9866130320 నెంబరులో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి ఎటువంటి ప్రవేశము రుసుమూ లేదని, ఈ అవకాశాన్ని వినియోగిచుకోవాని ఆయన తెలిపారు.

జల్ జీవన్ మిషన్ జాప్యం

- పనులు ఊపందుకునేది ఎప్పుడు.?
- కుళాయి కనెక్షన్ల కోసం పల్లె ప్రజల నిరీక్షణ

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు బిల్లుల విడుదల సమస్య ఉండడంతో కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితుల్లో చాలా ప్రాంతాల్లో పనులు ప్రారంభమే కాలేదు. ఇటీవల నిధులు విపుదలైనటు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో పనులు ఊపందుకుని పూర్తయితేనే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇంటింటి కుళాయి కనెక్షన్లు అందడం ద్వారా ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందే పరిస్థితి ఉంటుంది.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కుళాయిలను ఏర్పాటు చేసి రక్షిత మంచినీరు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని ముందుకు తీసుకొచ్చారు. దీని ద్వారా 2024 నాటికి పనులు పూర్తిచేసి తాగునీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. 2020 అక్టోబరులో పథకం పనులు మొదలయ్యాయి. ఏడాదిన్నరగా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు, అంచనాలు తయారు చేసి ఆయా పనులకు టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు అప్పగిస్తూ వస్తున్నారు. అయితే ఇంకా కొన్ని పనులు నేటికీ ప్రారంభం కాలేదు.

874 పనులు మంజూరు

జిల్లాలోని తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, జగ్గంపేట, కాకినాడ రూరల్, పెద్దాపురంతో బాటు సమీప నియోజకవర్గాలైన రామచంద్రపురం, అనపర్తి, ముమ్మిడివరం నియోజకవర్గాల పరిధిలో 22 మండలాల్లో రూ.40766.11 లక్షల అంచనా విలువతో 874 పనులు మంజూరయ్యాయి. మొత్తం 667 ఆవాసాలకు 2024 నాటికి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వాలని దీనిని అమలు చేస్తున్నారు. మొత్తం 3,89,205 ఇళ్లకు కుళాయి ద్వారా మంచి నీరు సరఫరా చేయడానికి రూ.407.66 కోట్లకు ప్రణాళిక తయారు చేయగా ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఇందులో మంజూరైన పనులకు ఇప్పటి వరకు కేవలం 551 పనులు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 272 పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. 51 పనులు పలు కారణాలతో ప్రారంభం కాలేదు.

హౌసింగ్ కాలనీల్లో నడకన

673 జగనన్న హౌసింగ్ కాలనీల్లో రూ.221.24 కోట్ల అంచనా విలువతో పనులు మొదలు కాగా రూ.111.53 కోట్ల అంచనా విలువ గల 188 పనులు మాత్రమే ఖరారు అయ్యాయి. ఇందులో 175 పనులు ఇప్పటి వరకూ పూర్తి అయ్యాయి. 5 పనులు పురోగతిలో ఉండగా 8 పనులు ప్రారంభం కావాల్సి ఉంది.

పనులు పురోగతి సాధించేనా..?

గత ప్రభుత్వంలో కేంద్రం నుంచి వచ్చే జల్ జీవన్ మిషన్ నిధులకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వలేదు. ఫలితంగా నిధులు ఆగిపోయాయి. జల్ జీవన్ మిషన్ నిధులతో ప్రతి గ్రామానికీ, ప్రతి ఇంటికీ సురక్షిత మంచి నీరు అందించేందుకు అవసరమైన నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని గతేడాది జూలైలో కాకినాడ కలెక్టరేట్లో అధికారులతో నిర్వహించిన సమావేశం అనంతరం రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. నిధుల లభ్యత, మ్యాచింగ్ గ్రాంట్లకు ఎంత ఇవ్వాలి అనే విషయాలపై చర్చిస్తామన్నారం. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ రక్షిత తాగు నీరు అందించాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను ప్రభుత్వం గతేడాది డిసెంబర్లో విడుదల చేసింది. అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు కొనసాగింపు ప్రక్రియలో జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం పనులు తిరిగి ప్రారంభమైనప్పటికీ నత్త నడకన సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చే లక్ష్యం నేపథ్యంలో త్వరితగతిన జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

కరపలో మొదలైన వాటర్ ట్యాంకు నిర్మాణం

యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురంలో నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్

సమిష్టిగా జిజిహెచ్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు సమిష్టిగా పని చేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలిసూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిజిహెచ్ అభివృద్ధి కమిటీ సమావేశంలోకాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, కాకినాడ పట్టణ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు, కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రి అభివద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై వైద్యాధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. వివిధ వార్డుల్లో పని చేస్తున్న వైద్యులు ఇతర సిబ్బంది హాజరు, ఒపి, మందులు ఇచ్చే కౌంటర్ల దగ్గర రద్దీ లేకుండా చూడటం, వార్డుల్లో నిరంతర పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిజిహెచ్‌లోని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వానికి నివేదిక పంపించడంతో పాటు వివిధ సంస్థల సామాజిక బాధ్యత కింద, నిధులు సమకూర్చుకొని జిజిహెచ్ అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం జిల్లాలో నలుమూలల నుంచి నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు జిజిహెచ్ ద్వారా వైద్య సేవలు పొందుతున్నందున మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.లావణ్య కుమారి, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ జె.నరసింహ నాయక్, డిసిహెచ్ఎస్ ఎన్.స్వప్న, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.శ్రీధర్, ఎఉఎపిఎంఎస్ఐడిసి ఇఇ సిహెచ్.రత్నరాజు, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి.రాధాకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు అమన్ జైన్, అడగాల శివ, ఇంటి గంగా రాజేష్, వి.ఉమామహేశ్వరి, ఎం.లక్ష్మణమూర్తి, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, అడ్డగర్ల శివ పాల్గొన్నారు.

ప్రజ్ఞా వికాస పరీక్షను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజ్ఞ వికాస పరీక్షను వినియోగించుకోవానలి జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ పిలుపు ఇచ్చారు. శుక్రవారం ఆయన పరీక్ష పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ప్రతి పోటీ పరీక్షకు 10వ తరగతి కీలకమని, అటువంటి పదో తరగతి పరీక్షలను విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, ఇప్పటివరకు చదివిన వాటిని రివిజన్ చేసుకోవడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజూ చదువుని రివిజన్ చేసుకోవడానికి సహకారానికి ఈ పరీక్షలు ఉపయోగపడతాయని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.సూరిబాబు, కెవివి.నగేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న మేధస్సును వెలికి తీయడం కోసం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ 15 సంవత్సరాల నుంచి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రజ్ఞ వికాస పరీక్షను జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు వివిధ స్థాయిల్లో బహుమతులు అందిస్తామని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి రూ.5000, ద్వితీయ బహుమతి రూ.3000, తతీయ బహుమతి 2000, ప్రశంశా పత్రాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యుటిఎఫ్ జిల్లా నాయకులు వాసుదేవ్,సాయిత్, జైరాం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్

నేడు ఓటరు దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-కాకినాడ

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 7 గంటల నుంచి భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ర్యాలీలో ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజలలో ఓటు చైతన్యాన్ని కలిగించనున్నారు. ఈ ర్యాలీ శనివారం ఉదయం 7 గంటల నుంచి జిల్లా పరిషత్ సెంటర్‌లో ప్రారంభమై కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయం వరకూ సాగనుంది.

క్రెడాయ్ సేవలు అమూల్యం

ప్రజాశక్తి-కాకినాడ

గృహ నిర్మాణంలో క్రెడాయ్ అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి పేర్కొన్నారు. క్రెడాయ్ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో గృహోపకరణాలు, నిర్మాణ సంస్థలు, డెవలెపర్స్ తదితర సంస్థలు కాకినాడ ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శనను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు, గృహ రుణాలు, నూతన పోకడలు తదితర అంశాలపై నిర్మాణదారులు అవగాహన పెంపొందించుకునేందుకు ఇటువంటి ప్రదర్శనలు దోహదపడతాయని, క్రెడాయ్ చేపట్టిన ప్రదర్శన అభినందనీయమని అన్నారు. నూతన గృహ నిర్మాణదారులు, ఔత్సాహికులు ఈ అవకాశం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో సుమారు 70 స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు.

రేపు గణతంత్ర దినోత్సవం

ప్రజాశక్తి-కాకినాడ

భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 26న ఉదయం 7 గంటలకు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కలెక్టర్ కార్యాలయంలో గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకునిఉదయం 9 గంటలకు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకల్లో పాల్గొంటారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం పత్రిక ప్రకటన విడుదల చేసింది.

ఎంఎల్‌సి ఎన్నికలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

గ్రాడ్యుయేట్స్ ఎంఎల్‌సి ఎన్నికలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, టిడిపి ఎన్నికల పరిశీలకుడు వేపాడ చిరంజీవి, ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిబిరంలో కంటి పరీక్షలు జరుపుతున్న వైద్యులు

300 మంది హమాలీ కార్మికులకు వైద్య సేవలు

ప్రజాశక్తి - సామర్లకోట

హమాలీ కార్మికుల సంక్షేమానికి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, విజయవాడలోని ఇఎస్ఐ ఆసుపత్రి, అమలాపురంలోని కిమ్స్ ఆసుపత్రుల సహకారంతో వైద్య శిబిరాన్ని నిర్వహించినట్టు విజయవాడ రీజనల్ బిజినెస్ హెడ్ కెఎస్ఆర్ చక్రవర్తి తెలిపారు. శుక్రవారం సామర్లకోట మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో హమాలీలకు, లారీ ఓనర్స్, వర్కర్స్ కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మందికి సుగర్, బిపి, కంటి సమస్యలు, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, డెర్మటాలజీ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ శిబిరంలో ఆసుపత్రులో వైద్యులు, సిబ్బంది పాల్గొని సేవలనందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మేనేజర్ కె.సుధాకర్, అగ్రికల్చర్ ఆఫీసర్ సత్య, లారీ ఓనర్స్ అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్, వైద్యాధికారులు హుస్సేన్, జ్యోతి, జయరాం, ఓంశాంతి ప్రొప్రైటర్ ఎం.కృష్ణంరాజు, హెచ్ఆర్ గాయత్రి పాల్గొన్నారు.

బాలికల ఉజ్వల భవితకు కృషి చేయాలి

బాలికల ఉజ్వత భవితకు అందరూ కృషి చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. శుక్రవారం బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

గండేపల్లి బాలికల సాధికారత, ఉజ్వల భవిత కోసం అందరూ కీలక పాత్ర పోషించాలని డిప్యూటీ డిఎం హెచ్ఓ సరిత అన్నారు. శుక్రవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మురారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గండేపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కెవి.నరేష్ ఆధ్వర్యంలో, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆడపిల్ల దేశానికి గర్వకారణం అని నినదించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓఎన్‌విఎస్‌బిఆర్.శర్మ, హైస్కూల్ హెచ్ఎం ఎ.అమ్మాజీ, పిహెచ్ఎన్‌బి.రూతమ్మ, హెల్త్ సూపర్వైజర్ ఎ.చెల్లారావు, హెచ్‌విపి.ఈశ్వరమ్మ, ఎంఎల్‌హెచ్‌పి జి.ఉషారాణి, ఎఎన్ఎం సంపూర్ణ దుర్గ పాల్గొన్నారు. ఆదిత్య ఫార్మసీ కాలేజీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రదీపిక పాల్గొన్నారు. విద్యార్థులకు సర్వికల్ క్యాన్సర్ నివారణ, హెచ్‌పివి వ్యాక్సిన్ల గురించి ముఖ్యమైన సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్, స్టాఫ్ సభ్యులు మిస్.సుజియా, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మిస్ పరిణయశ్రీ, ప్రిన్సిపల్ డాక్టర్ డి.సతీష్ కుమార్ పాల్గొన్నారు.

పెద్దాపురం కాండ్రకోట జిల్లా పరిషత్ హైస్కూల్లో 'బాలికలను రక్షిద్దాం-బాలికలను చదివిద్దాం' అనే అంశంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. స్కూల్ హెచ్ఎం ఎంఎస్‌సి.మూర్తి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఉపాధ్యాయులు ఎం.నాగశైలి, డి.లక్ష్మీశైలజ ప్రసంగిస్తూ బాలికల ఆరోగ్య పరిరక్షణ, విద్యాభివృద్ధి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఎన్.ఉమాదేవి, ఎంఎస్‌కె.బేగం బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు టి.ప్రసన్నకుమారి, రామచంద్ర, వెంకటలక్ష్మి, సునందిని దేవి, సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

తాళ్లరేవు బాలికల హక్కులను కాపాడడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని బీమా బాయి మహిళా మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసంశెట్టి నందివర్ధన అన్నారు. చొల్లంగి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ పద్మజ అధ్యక్షతన జాతీయ బాలికా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నందివర్ధన మాట్లాడారు.

జగ్గంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిడిపిఒ పూర్ణిమ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాలల హక్కులకమిషన్ సభ్యులు కుమారి, ఆదిలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు, చైల్డ్ లైన్ శ్రీనివాసరావు, ఎపిఎం ప్రశాంతి, ఆసుపత్రి వైద్యులు శ్రీరామ్, లక్ష్మీ కాంతం, లక్ష్మి, మౌనిక, హస్రనా బేగం, సునీత, అమ్మాజీ పాల్గొన్నారు

సామర్లకోట మున్సిపల్ హైస్కూల్లో హెచ్ఎం టి.శ్యామ్‌సుందర్ అధ్యక్షతన దినోత్సవంపై అవగాహన కల్పించారు. క్రాఫ్ ఎన్‌జిఒ ప్రతినిధి లక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎ.మంగ, కార్యకర్తలు పి.సత్యవాణి, బాల సూర్యప్రభ హాజరై అవగాహన కల్పించారు.

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత ఆధ్వర్యాన కళాశాలలో సమావేశం నిర్వహించారు. అనంతరం పట్టణంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రగడ ప్రయాగమూర్తి, అధ్యాపకులు వి.రామారావు, సురేష్, శివప్రసాద్, వీరభద్రరావు, ఎస్‌కె.మదీనా శ్రీలక్ష్మి, మేరీ రొజలీనా, పుష్ప ఉన్నారు.

పెదపూడి సంపర పిహెచ్‌సి ఎంపిహెచ్ఇఒ ఆర్ఎన్‌వి.ప్రసాద్ ఆధ్వర్యాన జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఇ కె.విజయలక్ష్మి, హెచ్ఎస్‌లు జోగిరాజు, వీరగనిక, ఎఎన్ఎం ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు

గండేపల్లిలో కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ సరిత

తాళ్లరేవులో మాట్లాడుతున్న మహిళా మండలి డైరెక్టర్ నందివర్ధన

కార్టూ'నిజం'



ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలకు కృషి

ప్రజాశక్తి-కాజులూరు

బడుగు బలహీన వర్గాల ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తానని రామ చంద్రపురం ఏరియా ఆసుపత్రి డైరెక్టర్‌గా ఎంపికైన జల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం కాజులూరులో సత్యనారాయణ మాట్లా డారు. ఒంటితాడి సర్పంచ్‌గా, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రజలకు సేవలందించానని తెలిపారు. మంత్రి సుభాష్ తనను రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి డైరెక్టర్‌గా ఎంపిక చేశారన్నారు. బడుగు బలహీన వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తనను ఎంపిక చేసిన మంత్రి సుభాష్, వాసంశెట్టి సత్యంకు ధన్యవాదాలు తెలిపారు. ఏరియా ఆసుపత్రి డైరెక్టర్‌గా ఎంపికైన సత్యనారాయణను మాజీ ఎంపిపి యాళ్ల కృష్ణారావు, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు కొప్పిశెట్టి స్వామి నాయుడు, నామవానిపాలెం సర్పంచ్ భూపతి రాజు వెంకట సూర్యనారాయణ రాజు, మాజీ సరంచ్ మాత స్వామి, దడాల నాగార్జున, వెంకటరమణ, కాటూరి వెంకట సత్యనారాయణ మూర్తి అభినందించారు.

సత్యనారాయణను అభినందిస్తున్న మంత్రి

ఘనంగా ఎల్ఐసి ఎపిపి డే

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయంలో ఏజెన్సీ ప్రొఫెషన్ ప్రొటెక్షన్ డే (ఎపిపి)ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం సందర్భంగా ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్ కార్యదర్శి కెవివి. సత్యనారాయణ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 ఏళ్ల క్రితం ఎస్ఎస్.ఆలీ అధ్యక్షతన కోల్‌కతాలో ఏజెంట్ల హక్కుల పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా ఉన్న ఏజెంట్లంతా సంఘటితం కావాల్సిన అవసరం ఉందని చెప్పి యూనియన్ ఏర్పాటుకు బీజం వేసినట్టు తెలిపారు. ఆనాటి నుంచి నేటివరకు జనవరి 24 ఏజెంట్ల వృత్తి పరిరక్షణ దినం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. బిఎస్.ప్రకాశ రావు, ఎంఎస్.నారాయణ, కె.నాగేశ్వరావు, సిహెచ్.అప్పారావు, సిహెచ్.ప్రసాదరావు, బి.వినోద్ కుమార్, డిఎస్ఆర్.మూర్తి, డి.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాటిక పోటీలను ప్రారంభిస్తున్న ముప్పన రామారావు తదితరులు

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

నాటక రంగాన్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పలువురు అన్నారు. చంద్రమాంపల్లిలో మూడు రోజులపాటు స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలను శుక్రవారం ఇందన జయకృష్ణ కళావేదికపై ముప్పన రామారావు, ఇంధన సుబ్రహ్మణ్యం, ఆప్కో జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు ప్రారంభించారు. అనంతరం సభలో పాల్గొన్న ముఖ్య అతిథులు ఎస్ఐ వి.మౌనిక, చంద్రమాంపల్లి సర్పంచ్ కురుమళ్ల లోవరాజు, గోపు నారాయణమూర్తి, ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, ఆజాద్ నేషనల్ ఆర్మీ అధ్యక్షుడు కొత్తిం వెంకట శ్రీనివాసరావు మాట్లాడారు. సమాజంలో నాటక రంగం ద్వారా మానవత్వం, మానవ విలువలను పెంపొందే అవకాశం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నాటకాలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. ఈ సభలో కొమ్మిరెడ్డి బుజ్జి, రేలంగి బుజ్జి, సిఎస్ఆర్.మూర్తి తదితరులు ప్రసంగించారు.

నేరాలు ఘోరాలు

మిస్సింగ్ కేసు నమోదు

ప్రజాశక్తి -కరప

కరప మండలం పెదకొత్తూరు గ్రామానికి చెందిన బళ్ల సూర్యనారాయణ కనిపించడం లేదని కరప పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈ నెల 20న పొలంలో ఆకు మడిలో నారు తీయడానికి సూర్యనారాయణ బైకుపై ఇంటి దగ్గర నుంచి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాలేదు. ఎంత వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. శుక్రవారం మడికి శివ శంకర్ కరప పోలీస్ స్టేషన్లో తన బావ కనిపించడం లేదని చేసిన ఫిర్యాదు మేరకు కరప ఎస్ఐ టి.సునీత కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మద్యం తాగి వాహనం నడుపుతున్న ఒకరికి ముమ్మిడివరం కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ముమ్మిడివరం ఎస్ఐ డి.జ్వాలాసాగర్ తెలిపారు. అంబాజీపేటకు చెందిన ముద్రగడ అప్పన్న కుమార్ మద్యం తాగి వాహనం నడుపుతూ ముమ్మిడివరం పోలీసులకు పట్టుపడ్డాడు. అతని పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా శుక్రవారం ముమ్మిడివరం జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా అతనికి ఐదు రోజులు సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారు.

రీ సర్వే హెల్ప్ లైన్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి -కరప

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలోని సమస్యలు సందేశాలు ఉంటే హెల్ప్ లైన్ సద్వినియోగం చేసుకోవాలని కరప తహశీల్దార్ ఎస్.సత్యనారాయణ తెలిపారు. భూ యజమానులకు రీ సర్వేలో వచ్చిన సందేహాలు నివృత్తి చేసుకోవడానికి రాష్ట్రస్థాయిలో రీసర్వే హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో 8143679222 ఫోన్ చేసి తమ సందేశాన్ని నివత్తి చేసుకోవచ్చని తెలిపారు.

పోస్టల్ పథకం గురించి వివరిస్తున్న సభ్యులు

సుకన్య సమృద్ధి పథకంతో భద్రత

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

సుకన్య సమృద్ధి ఖాతాలను పోస్ట్ ఆఫీస్‌లో తెరవడం వల్ల బాలికలకు ఆర్థిక భద్రత చేకూరుతుందని పోస్టల్ శాఖ విశ్రాంత ఉద్యోగి తురగా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. బాలికల భవిష్యత్తును ఆర్థికంగా సురక్షితం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బాలిక పుట్టిన తేదీ నుంచి 10 ఏళ్ల లోపు ఈ ఖాతాను ప్రారంభించవచ్చన్నారు. ఈ ఖాతా బాలిక వివాహం లేదా 21 ఏళ్ల వరకూ నిర్వహించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రాజా పాల్గొన్నారు.

కంటిపై ఒత్తిడి తగదు

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

నేటి ఆధునిక యుగంలో కంప్యూటర్లు, సెల్‌ఫోన్లను అధికంగా వినియోగించడంతో కంటి సమస్యలు అధికమవుతున్నాయని పిఎంపి వైద్యులు కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. కళ్ళకు తగినంత విశ్రాంతి లేకపోయినా, అలర్జీలు, గాయాలు, ఇన్‌ఫెక్షన్లు, 60 ఏళ్లు పైబడిన వారికి కంటికి దగ్గరగా ఉన్న వాటిని చూడటంలో ఇబ్బంది సహజమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న వెలమ యూత్ నాయకులు

పాపారాయుడుకు ఘన నివాళి

ప్రజాశక్తి - సామర్లకోట

తాండ్ర పాపారాయుడు వర్ధంతి సందర్భంగా బ్రహ్మనాయుడు వెలమ యూత్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆధపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తాండ్రపాపారాయుడుకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు, వికలాంగులకు ఆధపరెడ్డి నాగమణి దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. బొబ్బిలి యుద్ధంలో అనేకమంది ప్రాణ త్యాగాలు చేశారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమ సంఘం ఉపాధ్యక్షులు ధర్మవరపు కృష్ణ, రావాడ మధుసూదన్ రావు, మాజీ కౌన్సిలర్ నక్కా జానకి రామయ్య, గేదెల రమణ, ధర్మవరపు సీతారామయ్య, ధర్మవరపు చంద్రరావు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ నెల 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మహారాణి కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో భాగంగా పోలింగ్ బూత్‌కు సంబంధించి డ్రాయింగ్, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా పాలిటిక్స్ అధ్యాపకులు గాయత్రీశ్వరి, ఏసుబాబు, లక్ష్మి, అచ్చిరెడ్డి పాల్గొన్నారు. డ్రాయింగ్, వక్తృత్వ పోటీలో సెకండ్ బిసిసి కంప్యూటర్ విద్యార్థిని సత్యవతి ప్రథమ బహుమతి సాధించగా మిగిలిన బహుమతులు స్వర్ణ తేజశ్రీ, అఖిల్, ఈశ్వర్ కళ్యాణ్, భవానీలు గెలుపొందారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

యానాం వార్తలు

సమావేశంలో పాల్గొన్న డిప్యూటీ కమాండెంట్ మురుగవేలు

డిప్యూటీ కమాండెంట్ మురుగ వేలు పర్యటన

ప్రజాశక్తి - యానాం

ఇండియా రిజర్వ్ బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ పుదుచ్చేరి మురుగ వేలు యానాంలో శుక్రవారం పర్యటించారు. స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సమావేశపు హాల్లో పోలీస్ వెల్ఫేర్ తదితర అంశాలపై ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు మురుగానందం, ఇళంగో, నూకరాజు పోలీస్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు.

సాగునీటి సమస్యలపై వినతి

ప్రజాశక్తి - యానాం

యానాం భీమనగర్, కనకాలపేటలో నివాసం ఉంటున్న ఎస్‌సిలు ప్రభుతం కేటాయించిన ఆయా సొసైటీ భూములకు సాగునీరు అందక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌ను కోరారు. ఈ సమస్యపై స్పందించిన ఎంఎల్‌ఎ అధికారులతో మాట్లాడి ఆయా భూములకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కనకాల పేట, భీమనగర్ దళిత రైతులు దాసరి మంగా, కానేటి ధర్మారావు(బుజ్జి), గొల్లపల్లి లోవరాజు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ కవాతు రిహార్సల్స్

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు మురుగానందం, నూకరాజు ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. పుదుచ్చేరి పోలీస్, ఇండియన్ రిజర్వ్ బెటాలియన్, హోమ్ గార్డ్స్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు కవాతు నిర్వహించారు. కవాతు రిహార్సల్స్, గణతంత్ర దినోత్సవ కార్యక్రమాలను యానాం ఎస్‌పి పర్యవేక్షించారు.

గోల్ కీపర్ కిట్‌ను అందిస్తున్న జ్యోతుల శ్రీనివాస్

క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

పలువురు క్రీడాకారులకు జనసేన నేత, సురక్ష హాస్పిటల్ అధినేత జ్యోతుల శ్రీనివాస్ రూ.20 వేల విలువచేసే హాకీ గోల్ కీపర్ కిట్‌ను శుక్రవారం అందించారు. ఇటీవల అండర్ 19 హాకీ ఆటకు ఉప్పాడ గ్రామానికి చెందిన చొక్కా డేవిడ్, మెరుగు యోబెల్ ఎపి తరపున జాతీయస్థాయికి ఎంపికవడంతో ఈ నెల 27న జార్ఖండ్‌లో జాతీయ స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటున్న సందర్భంగా వారికి హాకీ సామాగ్రిని అందించినట్టు జ్యోతుల శ్రీనివాస్ తెలిపారు. ఆటల్లో రాణిస్తున్న వారికి ప్రోత్సాహం అందిస్తే దేశం తరపున కూడా ఆడి పతకాలు తీసుకు వస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఇఒ తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మ అమ్మవారికి పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం అమ్మవారికి బంగారు వెండి పుష్పాలతో పూజలు చేశారు. ఆలయ ఆసాదులు, వేద పండితులు వేద పారాయణంతో అష్టోత్తర నామాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు ఉచిత వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - పెద్దాపురం, తాళ్లరేవు

పెద్దాపురం మండలం చదలాడలో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు తుమ్మల రామస్వామి, సంయుక్త సంచాలకులు సూర్య ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ వైద్య శిబిరంలో పశువైద్యాధికారులు మస్తాన్‌బి, కె.కోటేశ్వరరావు, సిబ్బంది పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 35 పశువులు, 45 మేకలకు డి.వార్మింగ్ చేశారు. అనంతరం పశువుల రైతులకు సంయుక్త సంచాలకులు సూర్య ప్రకాష్, సహాయ సంచాలకులు రామస్వామి మందులు పంపిణీ చేశారు.

తాళ్లరేవు మండల పరిధిలోని సుంకరపాలెంలో శుక్రవారం పశుఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇంజరం పశువైద్యాశాఖ అధికారి రమణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమణమూర్తి మాట్లాడారు. పశువుల ఆరోగ్యం, వ్యాధులను నియంత్రించడానికి ప్రభుత్వం పశుఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గుత్తుల శ్రీను, నాయకులు మోపురి రెడ్డి నాయుడు, చిక్కం హనుమంతరావు, తాతపూడి నాగేశ్వరరావు, ఎ.అప్పారావు పాల్గొన్నారు.

పెద్దాపురం పశు ఆరోగ్య శిబిరంలో నాయకులు, వైద్యులు

కబడ్డీ పోటీల్లో విజేతగా ఒమ్మంగి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

మండలంలోని ధర్మవరం గ్రామంలో శ్రీ గౌరీ శంకరుల వార్షిక మహోత్సవాల ముగింపు సందర్భంగా ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ వైసిపి నియోజకవర్గ నేత ముదునూరి మురళీకృష్ణంరాజు ఆధ్వర్యంలో గత నాలుగు రోజులపాటు నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. ప్రథమ విజేతగా నిలిచిన ఒమ్మంగి జట్టుకు గోల్డ్ మెడల్, షీల్డ్, మరియు రూ.10 వేలు, రెండో విజేతగా ధర్మవరం జట్టుకు సిల్వర్ మెడల్, షీల్డ్, రూ.7 వేలు నగదు, మూడో విజేతగా నిలిచిన గర్జనపూడి జట్టుకు బ్రౌన్ మెడల్, షీల్డ్ రూ.5 వేలు, బెస్ట్ రైడర్ ఒమ్మంగికి చెందిన నరేష్, బెస్ట్ డిఫెండర్‌గా ధర్మవరం సిహెచ్ సాయి, బెస్ట్ ఆల్ రౌండర్‌గా ధర్మవరానికి చెందిన కొల్లుబోయిన విష్ణులకు ప్రత్యేక షీల్డ్స్ అందజేసి వారిని అభినందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు, జువ్వల బాబులు, నానిపల్లి చంటి, బొల్లు చిట్టిబాబు, కోలా తాతబాబు, జువ్వల దొరబాబు పాల్గొన్నారు.

పెద్దాపురం పశు ఆరోగ్య శిబిరంలో నాయకులు, వైద్యులు

ఆకట్టుకున్న ఖరీదైన జైళ్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

చంద్రమాంపల్లి స్నేహ ఆర్ట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన నాటిక పోటీల్లో మొదటి ప్రదర్శన ఖరీదైన జైళ్ల నాటిక అందర్నీ ఆకట్టుకుంది. మనుషులకు, జంతువులకు అన్ని అవయవాలూ ఉంటాయని, జంతువుల నుండి మనుషులను వేరు చేసేది మనసు మాత్రమే అని, మానవత్వం మనుషుల్లో లోపిస్తే జంతువులకు మనుషులకు తేడా ఉండదని ప్రబోధించింది. ఈ నాటిక చైతన్య కళాభారతి కరీంనగర్ వారు ప్రదర్శించిన ఈనాటిక మూల కథ రచయిత పి.వెంకటేశ్వరరావు కాగా నాటకీకరణ పరమాత్ముని శివరాం చేశారు. ఈ నాటికకు రమేష్ మంచాల దర్శకత్వం వహించారు.మంచాల, రంగు వెంకటరమణ, శోభారాణి, నాగరాణి, గద్దె ఉదయకుమార్, తిప్పర్తి ప్రభు పాల్గొన్నారు.

ఖరీదైన జైళ్లు నాటికలో ఒక సన్నివేశం

ప్రయోగాలతో విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో శుక్రవారం సామర్లకోట గౌతమి మోడల్ స్కూల్ విద్యార్థులకు పలు పాఠ్యాంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మొక్కలలో పోషణ, జంతువులలో పోషణ, ఉష్ణం పాఠ్యాంశాలపై ప్రయోగాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టీ విధానానికి స్వస్తి చెప్పి విద్యార్థులకు ఆటల ద్వారా ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలపై అవగాహన కల్పించడం వల్ల వారిలో శాస్త్రీయ అవగాహన పెరిగి ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు.

విద్యార్థులకు ప్రయోగాల ద్వారా అవగాహన కల్పిస్తున్న శ్రీనివాస్

ఆత్మీయ కలయికకు ముద్రగడ గిరి శ్రీకారం

ప్రజాశక్తి -రౌతులపూడి, శంఖవరం

వైసిపి ప్రత్తిపాడునియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడగిరి బాబు ఆయన తండ్రి, సీనియర్ నాయకుడు ముద్రగడ పద్మనాభంతో కలిసి నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించారు. ములగపూడి గ్రామం నుంచి పరిచయ కార్యక్రమాన్ని ప్రారంభించారు తొలుత వైసిపి నాయకులు, కార్యకర్తలు మండల కేంద్రమైన రైతులపూడి నుంచి ములగపూడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ములగపూడిలో మాజీ సర్పంచ్ అంకంరెడ్డి సతీష్ కుమార్, మండల పరిషత్ కో అప్షన్ సభ్యుడు చింతకాయల వీర వెంకట సత్యనారాయణ తదితరులు ముద్రగడ గిరిబాబు, పద్మనాభంకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ తమ తాత వీర రాఘవరావు, తన తండ్రి ముద్రగడ పద్మనాభంలను రౌతులపూడి మండల ప్రజలు ఎంతో అభిమానించారిన తెలిపారు. తమ కుటుంబ సభ్యులను ఆదరించినట్లే తనను ఆదరించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నమ్మిన కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా ఎంతటి కష్టం వచ్చినా తమ కుటుంబం వెనుక ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, వైసిపి ముఖ్య నాయకులు వాసిరెడ్డి భాస్కర్ బాబు, వాసిరెడ్డి జామీలు, పులి మధు, సర్పంచ్ శరణం శ్రీను, అచర్ల సాంబమూర్తి, సోమరౌతు తిరుమల వెంకన్న దొర, గొల్లు వెంకటరమణ పాల్గొన్నారు.

శంఖవరం అన్నవరం దేవస్థానం మెట్ల మార్గం వద్ద కొబ్బరికాయ కొట్టి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరి ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అక్కడినుండి మండపం గ్రామం నుండి రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలో ప్రజలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు.

యాత్రలో పాల్గొన్న ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరి

ఎసి యూనిట్ అందిస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప, వెంకటరమణ

ప్రభుతాసుపత్రికి ఎసి యూనిట్ బహూకరణ

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట గవర్నమెంట్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు దాత బిజెపి నియోజవర్గం ఇన్‌ఛార్జి విత్తనాల వెంకటరమణ సమకూర్చిన ఎసి యూనిట్‌ను శుక్రవారం పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప వైద్యాధికారి డాక్టర్ అమలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రికి పలువురు దాతలు ముందుకువచ్చి సహకారం అందించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వాసుపత్రి వైద్య సిబ్బంది పట్ల స్థానిక ఎంఎల్‌ఎ, కూటమి నాయకులు చూపిస్తున్న ఆధారాభిమానాలకు వైద్యాధికారి అమల కృతజ్ఞతలు తెలిపారు. గోలి వెంకట అప్పారావు చౌదరి, ఆడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల కిరణ్, కాపవరపు కుమార్, తాతపూడి కృష్ణబాబు పాల్గొన్నారు.

ప్రకటన
V th Addl. District Judge at Rajahmundry
E.P.No.754/2021, ARC No.430/2019
Between:
M/s Shriram City Union Finance Ltd., Rajahmundry-1, Rep by Regional Manager & GPA Holder Mr D.Rammohan, S/o Lakshmi Narayana, aged 51 years, Rajamahendravaram Zone, Rajamahendravaram, E.G.District. RJCJ
Claimant/..DHR
AND
1.Bokka Ravi Durga Suresh, S/o Surya Chandra Rao, Hindu, age 29 years, VS Lakshmi Engineering College, Assistant Professor, Matlapalem, Kakinada, D.No.5-4-74, Gokhele Center, Near Ramalayam, Amalapuram-533201, E.G.District
2.Bokka Srinivasa Rao, S/o Satya Narayana, Hindu, age 47 years, Employee, Police Department, Designation: Police Constable, Employee Code: 171824, Rajahmundry Urban Police, Posting: Seetanagaram Police Station, Res: D.No.1-116/2, Devangula Vari Street, Near Paper Mill, Rajamahendravaram, E.G.District
..Respondents/JDR's
పై నెంబరులో 2వ జడ్జిమెంట్ డెటార్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.30.01.2025 సం॥రం తేది ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు గారు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకోవలెను. లేనియెడల సదరు ఇ.పి.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వి.శ్రీనివాసరావు,
రాజమండ్రి 24-01-2025
అడ్వకేట్, రాజమండ్రి, సెల్: 9948520147, 7013850905

In the Court of the VII Additional Junior Civil Judge at Kakinada
O.S. No. 542/2020
Between:
Central Bank of India, Sarpavaram Junction Branch, Opposite to Boat Club, Pithapuram Road, Kakinada ...Plaintiff
AND
Padala Babji and another ...Defendants
To:
D-2: Kanchustambham Venkata Satya Prasad, S/o. K.V.Reddy, Business, Prop: Saibhya Agro Storage, Dharmavaram, D.No. 69-317/5A, Nagavanam, Prathipadu Mandal.
పై నెంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 07-2-2025 సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పి.రమాకాంత్, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9849215992

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 657/2024
Between:
Balireddy Bapi Raju ...Plaintiff
AND
Dulla Arjunudu, S/o. Appa Rao, aged 45 years, Business, Near High School, B.C. Colony, Near Anjaneya Swamy Temple, Gadarada Village, Korukonda Mandal, E.G.District., ...Defendant
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 10-02-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
సలాది శ్రీనివాసరావు
రాజమండ్రి 21-1-2025
అడ్వకేట్, రాజమండ్రి సెల్:9849197731

గ్రామపంచాయతి కార్యాలయము, చాగల్లు
టెండరు ప్రకటన
తేది.18-01-2025
తూర్పుగోదావరి జిల్లా, చాగల్లు మండలం, చాగల్లు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు గల కాలమునకు ఈ దిగువ ఉదహరించిన పనులకు కాంట్రాక్టు పద్ధతిపై సేవలు నిర్వహించు నిమిత్తము సీలు వేసిన టెండర్లు ఈ దిగువ సంతకము చేసిన వారిచే గానీ, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని ది. 29-01-2025వ తేదీన ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు స్వీకరించి అదే రోజున మధ్యాహ్నం 3.00 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్లు సమక్షములో సీలు వేసిన టెండర్లు తెరువబడును. సదరు టెండర్లు వేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి రశీదు జతపరచవలెను. మిగిలిన వివరములు ఈ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవలెను.

వ.నెం.	పని వివరము	వ్యక్తుల సంఖ్య	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనులు నిర్వహణ (2025-2026 సం॥) ఏజన్సీ పద్ధతిపై (స్వీపర్లు-28, డ్రైన్ క్లీనర్లు-12, డ్రైవర్లు-5)	45	5000/- ఒకొక్కరికి
2	వీధి లైట్ల రిపేరు నిమిత్తం (2025-2026 సం॥)	2	1000/- ఒకొక్కరికి
3	PWS స్కీమ్ మోటార్ ఆపరేటర్ (2025-2026 సం॥)	11	1000/- ఒకొక్కరికి
4	PWS స్కీమ్ మోటార్ ఫిట్టర్ (2025-2026 సం॥)	1	1000/- ఒకొక్కరికి
5	హెల్పర్ - పైపు లైన్ రిపేర్లు	1	1000/- ఒకొక్కరికి
6	వీధి విద్యుత్ దీపముల విడి సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి
7	ప్రజా ఆరోగ్య సామాగ్రి ముగ్గు, బ్లీచింగ్ సరఫరా	1	5000/- ఒకొక్కరికి
8	నీటి సరఫరా, నిర్వహణ సామాగ్రి సరఫరా	1	5000/- ఒకొక్కరికి

సం/- పంచాయతి కార్యదర్శి
చాగల్లు గ్రామపంచాయతి

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే 76వ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను శుక్రవారం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఒ జె.వెంకటరావు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, జెడ్‌పి సిఇఒ లక్ష్మణ రావు, డిఆర్‌డిఎ ఇన్‌ఛార్జి పీడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. గణతంత్ర వేడుకలకు హాజరయ్యే ప్రజా ప్రతినిధులు, అధికారులు, జిల్లా వాసులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జెసి రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జెసి వెంట కాకినాడ రూరల్ తహసీల్దార్ కూమారి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐస్ కర్లింగ్ పోటీల్లో విజేతలకు సత్కారం

ప్రజాశక్తి కాకినాడ

ఈ నెల 17 నుంచి 21 వరకు జమ్మూ కాశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ ఐస్ కర్లింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ షాన్ మోహన్ సగిలి శుక్రవారం సత్కరించారు. కాకినాడకు చెందిన ఎన్.శేషు రిషిత్ రెడ్డి, బి.నాగేంద్ర ఠాగూర్, కె.షణ్ముఖ, చైతన్య, హర్ష సబ్ జూనియర్ పోటీల్లో బంగారు పతకం సాధించారు. మిక్స్ టీములో బి.దేదీప్య రజిత పతకం సాధించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ అధికారి బి.తేజశ్రీ, కోచ్ హరికృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట మఠం సెంటర్ నుంచి 24వ వార్డు కొత్తూరు వీధిలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య శుక్రవారం పరిశీలించారు. పెద్దాపురం ఎంఎల్‌ఎ చినరాజప్ప చొరవతో మంజూరైన నిధులతో రహదారి నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యత, పనుల నాణ్యతను ఆమె పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో టిడిపి కౌన్సిలర్ బలుసు శ్రీనివాస్, పట్టణ టిడిపి అధ్యక్షులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, MUNGANDA MOHANA RAO, S/o. Venkateswara Rao, D.No. 1-132/2, Kavitam, West Godavari District, PIN: 534 338, A.P., I have changed my name from MUNGANDA MOHAN (Old Name) to MUNGANDA MOHANA RAO (New Name). Hence forth Iam being called MUNGANDA MOHANA RAO, S/o. Munganda Venkateswara Rao, for all purpose.

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL-XI AT BALLARI
M.V.C. No.12 of 2024
Between:-
Pakkirappa and another ...Petitioners
-And-
M.Muruli and others ...Respondents
To,
Resdondent No.1
M.Muruli S/o Suryanarayana Aged about 43 years Driver of the Lorry No.KA-34/C-7347 R/o Mandapetta village, Rajamandri taluk East Godavari district Andhra Pradesh
NOTICE
As, the above named petitioners have filed the above claim petition against you No.1 and other respondents under section 166 of Motor Vehicle Act for seeking compensation for the death of petitioner No.l's father in the motor vehicle accident, which taken place on 11-07-2023 at about 3-30.p.m. beside bus stop, near Krushi Pattina Sahakara Sangha Katte, Byluvaddigere village, Hosapete taluk. You are hereby directed to appear before this Honourable court in person or by a pleader duly instructed on is -25-02-2025 at about 11 00 a.m., in the fore-noon before this Honourable Court to show cause against you, failing which the petition will be heard and determined as ex-parte.
Given under my hand and seal of the court on this 23rd day of January 2025.
(By order of the Court)
(H.Hulugappa Kodalu) Advocate for the Petitioners
Chief Ministerial Officer Prl.Senior Civil Judge CJM at Ballari.

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ. 1272/2017, ఐ.ఎ. 920/2008
ఓ.యస్. 202/2003
Between:
1. శ్రీమతి సత్తి బుల్లి వీరన్న (డైడ్)
2. శ్రీ సత్తి శ్రీనివాసరెడ్డి
3. శ్రీమతి కొవ్వూరి భద్రమ్మ (డైడ్)
-పిటీషనర్లు/ వాదులు
మరియు
1. శ్రీ గుడిమెట్ల కామిరెడ్డి (డైడ్)
2. శ్రీ గుడిమెట్ల వెంకటరెడ్డి & ఇతరులు
-రెస్పాండెంట్లు/ ప్రతివాదులు
టు:
5వ రెస్పాండెంటు: కుమారి గుడిమెట్ల రేవతి, తండ్రి: కామిరెడ్డి, నివాసం: కృష్ణంపాలెం గ్రామం, దేవరపల్లి మండలం, తూ॥గో॥జిల్లా.
పై నెంబరు ఐ.ఎ. పిటీషన్‌లో 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు నోటీసులు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసులు అమలు పరచుటకు ఉత్తర్వులు యిచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున ది. 03-02-2025వ తేదీ ఉదయం 10.00 లకు మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి వున్నది. ఆరోజున మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేదీ: 03-02-2025
నీరుకొండ సూర్యనారాయణ
స్థలం: కొవ్వూరు తేది:21-01-2025
అడ్వకేట్, కొవ్వూరు సెల్: 94403 80773